# సూర్య

www.suryaa.com

## రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 21 జూలై 2024

పేజీలు : 12


### కారుపై కూలిన
# భారీ వృక్షం...

మణికొండ, మేజర్ న్యూస్(జులై 20)ః గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఈదురు గాలులకు భారీ వృక్షాలు నేల కూలుతున్నాయి. దీనిలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని పంచవటి కాలనీ రోడ్డు నెంబర్ 9ఈ వద్ద కారు పార్కు చేయడంతో పక్కనే చెట్టు కొంచెం కొంచెంగా ఓరిగి ఒక్కసారిగా 14లక్షల విలువైన టాటా హ్యారియర్ కారుపై పడడంతో పూర్తిగా ద్వంసం అయింది. దీంతో మెయిన్ దారి కావడంతో పూర్తిగా ట్రాఫిక్ జాం అయింది.



# ప్రగతి పథంలో పురోగమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





## మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 20): కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అమలు చేస్తూ ప్రగతి పదంలో పురోగమిస్తుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 38 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ... మిగతా 2లో

# చేవెళ్ల ఎంపీ గెలుపుకు కార్యకర్తల కృషి

- మోడీ పేరుతో ఎంపీగా గెలిచా
- దేశం కోసం పనిచేసిన బీజేపీ కార్యకర్తలు
- పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- చేవెళ్లలో ఎంపీకి సన్మాన సభ



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 20) ఃచేవెళ్ల ఎంపీ గెలుపుకు కార్యకర్తలందరూ కష్టపడి పనిచేశారని, మోడీ పేరు చెప్పుకుని తను ఎంపీగా గెలిచానని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం ఆధ్వర్యంలో శనివారం చేవెళ్లలోని కేజీఆర్ గార్డెన్‌లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి సన్మాన సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ....దేశం కోసం బీజేపీ కార్యకర్తలు పనిచేశారని తెలిపారు. రెండేళ్లుగా తను ఇండిపెండెంట్‌గా ఉన్నానని, పార్టీని అర్థం చేసుకుని పార్టీ సిద్ధాంతాలు తెలుసుకుని బీజేపీలో చేరానని చెప్పారు. మిగతా 2లో

# ధరణి పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

★ వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



పరిగి మేజర్ న్యూస్ (జూలై 20)ః రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధరణి పెండింగ్ లోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం పరిగి తహసిల్దార్ కార్యాలయంలో ధరణి లో చేపడుతున్న పనులపై రెవెన్యూ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ భూములకు సంబంధించి వేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. మిగతా 3లో

# తాండూరులో నకిలీ కరెన్సీ పట్టివేత

- రూ. 7,95,000 విలువైన నకిలీ నోట్లు స్వాధీనం.
- తయారీకి వాడిన కంప్యూటర్, ప్రింటర్స్,పేపర్ తదితర వస్తువులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 20)ః రోజు రోజుకు నకిలీ కేటుగాళ్ళు రెచ్చిపోతున్నారు.నిన్న మొన్నటి వరకు జిల్లాలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మి సొమ్ము చేసుకున్న కేటుగాళ్ళు,ఇప్పుడు నకిలీ కరెన్సీ ని తయారు చేసి సమాజంలోకి వదులు తున్నారు.నకిలీ కరెన్సీ తయారీ ముఠాను వికారాబాద్ పోలీసులు పట్టుకున్నారు.దీని పై వికా రాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విలేకర్ల సమావేశం నిర్వహించి, నకిలీ కరెన్సీ ముఠా వివరాలు వెల్లడించారు. మిగతా 3లో

# తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజ్యం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

★కొందుర్గులో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



కొందుర్గు, మేజర్‌న్యూస్ ( జూలై 20): తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజ్యం వచ్చిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పంట ఋణ మాఫీ సందర్భంగా శనివారం కొందుర్గు మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే శంకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్ని వర్గాల పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల పంట ఋణమాఫీ చేయడంతో పాటు, రైతులకు అండగా నిలబడతామని హామీ ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే చర్లపల్లి ప్రతాప్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, ఇబ్రాహిం జాంగీర్, దామోదర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, కృష్ణారెడ్డి, లింగం గౌడ్, రామ్‌రెడ్డి, సయ్యద్ సాదిక్, పురుషోత్తం రెడ్డి, జితేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, అంజనేయులు, నరేందర్, కృష్ణ, రవి, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

– షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 20) : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో పర్యటిస్తూ వార్డుల్లోని రోడ్లను, డ్రైనేజీ కాలువలు, పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఇంటింటికీ తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. అదేవిధంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను కాలనీవాసులతో అడిగి తెలుసుకోవడంతో పాటు అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను ఆయన పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని వ్యాధులు రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఇండ్లల్లో, పరిసర ప్రాంతాలలో నీరు నిల్వకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో దోమలు, ఈగలు వృద్ధి చెందుతాయని అన్నారు. దీంతో డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, తదితర అంటు వ్యాధులు ప్రబలుతాయన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుధీర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాయిబాబా, జావీద్, పాల్గొన్నారు.

## బ్యాలెట్ బాక్సులను తొలగించాలి

నార్సింగి చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 20) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో బ్యాలెట్ బాక్సులను తొలగించాలని మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఈ మేరకు స్థానిక కౌన్సిలర్ ఉషారాణితో కలిసి కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానికంగా బ్యాలెట్ బాక్సులను తొలగించాలని కోరిన ప్పటికీ తొలగించడం లేదన్నారు. గతంలో ఈ విషయాన్ని కలెక్టర్, ఆర్డీవో దృష్టికి సైతం తీసుకెళ్లామని, అయినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్యాలెట్ బాక్సులను తొలగించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ విజయ్‌బాబు, కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మేనేజర్ యోగేష్, కౌన్సిలర్ పత్తి ప్రవీణ్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీటి పక్కన కూరగాయల మార్కెట్





షాబాద్ మేజర్ న్యూస్ (జూలై 20) :షాబాద్: పేరుకే షాబాద్ మండలం కానీ అభివృద్ధిలో ఎక్కడ ఆ కోణం కనిపించదు అదే షాబాద్ మండల ప్రత్యేకత. షాబాద్ మండలము కింది 41 గ్రామ పంచాయితీలు ఉన్నాయి.అంత పెద్ద మండలానికి కూరగాయల మార్కెట్ లేదు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు చిన్న చిన్న గుడారాల కింద,కొందరైతే ఏకంగా మురుగు నీటి గుంటలు ప్రక్కన కూర్చొని అమ్ముకుంటున్నారు.ఇంత పెద్ద మండలానికి కూరగాయల మార్కెట్ లేకపోవడం గమనార్హం.గ్రామ పంచాయితీ సిబ్బంది,తాయి బజార్ వేలం ద్వారా అధిక మొత్తంలో డబ్బు వసూలు చేస్తారు కానీ రైతులకు కూరగాయలు అమ్ముకోవడానికి మాత్రం కనీస సౌకర్యాలు మాత్రం కల్పించడం లేదు.రోజు రోజు వచ్చి కూరగాయలు అమ్ముకునే రైతులు చిన్న దుకాణానికి ,పెద్ద దుకాణానికి భేదం లేకుండా అంతే మొత్తంలో తాయి బజార్ వసూలు చేస్తారని వాపోతున్నారు.మరి కొందరు రైతులు డబ్బులు వసూలు చేస్తున్నట్లు మాకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.మార్కెట్ షెడ్ నిర్మించిన తర్వాతనే డబ్బులు వసూలు చేయాలని అన్నారు.మరి గ్రామ పంచాయితీ అధికారులు స్పందించి తగిన సౌకర్యాలు కల్పిస్తారు? ఇలాగే ఉండాలి అని వదిలేస్తారా? చూడాలి మరి ఎలాంటి ఫలితాలు వస్తాయో.

## నూతన సి.ఐకి లంబాడ హక్కుల పోరాటసమితి నేతల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 20): మాడ్గుల మండల నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన పలుస నాగరాజుగౌడ్‌ను శనివారం లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు, తాజా మాజీ సర్పంచ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరుతూ సి.ఐ నాగరాజుగౌడ్‌ను శాలువాలతో సత్కరించారు. సి.ఐని సత్కరించిన వారిలో పలుగుతాండ తాజా మాజీ సర్పంచ్ మేరావత్ వసురాంనాయక్, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నేనావత్ రాజునాయక్, నాయకులు నేనావత్ రాజునాయక్ తదితరులు ఉన్నారు.

## ప్రగతి పథంలో పురోగమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి...** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీని మూడు విడతల్లో అమలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... రైతు అకౌంట్లలో లక్ష రూపాయల రుణమాఫీ రాజకీయ చరిత్రలో ఒక ఘనవియమని కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థ కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుందని అన్నారు. ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కార్యకర్తలు, వివిధ విభాగాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ గెలుపుకు కార్యకర్తల కృషి



**మొదటిపేజీ తరువాయి...** బీజేపీలో హిందుత్వా సిద్ధాంతం, జాతీయవాదం ఉందన్నారు. జాతీయవాదం ప్రతి కార్యకర్త గుండెల్లో ఉండాలని, రామునిపై భక్తి మనస్సులో ఉండాలని తెలిపారు. రాజకీయాల్లో గెలువాలి.... లేదా....గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. తెలంగాణలో గెలిచిన 8ఎంపీ స్థానాల్లో 3నెలల ముందే పనులు చేశామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం రేపటి నుంచే పనులు చేసుకోవాలని తెలిపారు. సమస్యలపై, రైతులపై, గ్రామాలపై, రోడ్లపై అవగాహన ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరితో మర్యాదగా ఉంటే ఓట్లుగా మారుతాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం సర్పంచులు, వార్డు సభ్యులు గెలువాలని సూచించారు. నేషనల్ హైవే అధికారులను కలిశానని, అప్పా జంక్షన్–మన్నెగూడ రోడ్డు కోసంప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీదే అధికారమని వెల్లడించారు. గత ప్రభుత్వం అప్పులు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయన్నారు. రుణమాఫీకి 30వేల కోట్లు అవసరమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధులు లేవని, ప్రస్తుతం 12శాతం మంది రైతులకే రుణమాఫీ జరిగిందన్నారు. మోడీ దయవల్లే తెలంగాణ ప్రభుత్వం నడుస్తుందని, జనవరిలో 9వేల కోట్లు అప్పు తెచ్చుకున్నారని వెల్లడించారు. బీజేపీకి కార్యకర్తలే బలమని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, రాష్ట నాయకులు ప్రతాప్‌రెడ్డి, కంజర్ల ప్రకాష్, దేవుని పరమేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణాగౌడ్, వెంకట్‌రాంరెడ్డి, బీజేవైఎం నియోజకవర్గం కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు వైభవ్‌రెడ్డి, వాసుదేవ్‌కన్న, రాములు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీలో చిన్నారులకు అక్షరాభ్యాసం



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 20): 16వ డివిజన్ అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని 16వ డివిజన్ పాష్ కాలనీ అంగన్వాడి సెంటర్ రూప ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు అక్షరాభ్యాసాన్ని చైతు రాయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఓల్డ్ పాష్ కాలనీ నివాసులు పార్వతి,బషీరభి,మహ్మద్ అలీ,బాలమణి, వరలక్ష్మి చిన్నపిల్లలు తల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో నకిలీ కరెన్సీ పట్టివేత

**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం ఉదయం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో నమ్మదగిన సమాచారం మేరకు మంగడి చంద్రయ్య(51) తండ్రి దుర్గప్ప, వృత్తి బండల వ్యాపారం,(తాండూరు అయ్యప్ప నగర్ కాలనీ)ను పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు.అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద 500 రూపాయల నకిలీ నోట్లు 90 స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.అతనిపై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.అతనిని విచారణ చేయగా నకిలీ నోట్ల తయారీ గుట్టు విప్పినట్లు ఎస్పీ తెలిపారు.నిండితుడు మంగడి చంద్రయ్య ను విచారించగా ఇచ్చాపురం జగదీష్,బడుగంటి వీర వెంకటరమణ,ప్రగళ్లపాటి శివకుమార్ లు కూడా ఉన్నారని తెలుపగా, వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నకిలీ నోట్ల తయారీ ఇచ్చాపురం జగదీష్ నివాసం ఉండే మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్ దుండిగల్ పోలీసు స్టేషన్ పరిధిలోని మల్లంపేటలోని ఎస్ ఆర్ ఎస్ వృషబద్రి అపార్టుమెంట్ లో ఉండగా వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి నకిలీ 500 రూపాయల నోట్లు 1500 ఉండగా,దాని విలువ 7లక్షల 50 వెయ్యిలు ఉందని ఎస్పీ తెలిపారు. నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించిన కంప్యూటర్ మానిటర్,సీపీయూ,ప్రింటర్,పేపర్లు,రిబ్బన్,5 మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.నకిలీ నోట్లు తయారు చేసిన వారిపై గతంలోనూ కేసులు ఉన్నట్లు ఇచ్చాపురం జగదీష్ పై ఇతను బ్యాంక్ ఆఫ్ బరోడాలో బ్యాంక్ మేనేజర్ గా పని చేస్తున్న సమయంలో బ్యాంక్ నిధులు దుర్వినియోగం చేశారని జహీరాబాద్ పోలీసు స్టేషన్ లో కేసులు ఉన్నాయన్నారు.మరో నిందితుడు వెంకటరమణ పై గతంలోను నకిలీ నోట్ల చెలామణి చేశారని కోనసీమ జిల్లా ఆంధ్రలో రామచంద్రాపురంలో కేసు,గంజాయి కేసులు ఉన్నాయని ఎస్పీ తెలిపారు.

**కఠిన చర్యలు ఉంటాయి:**

నకిలీ నోట్ల చెలామణి చేస్తే చట్టరీత్య కఠిన చర్యలు ఉంటాయని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి హెచ్చరించారు. నిరక్షరాస్యులు, చిరు వ్యాపారులు, వృద్ధులు రద్దీగా ఉండే వ్యాపార సముదాయాలు లక్ష్యంగా చేసుకొని నేరస్తులు దొంగనోట్లను చెలామణి చేస్తుంటారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి దొంగ నోట్లకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను ఎస్పీ కోరారు. దొంగ నోట్లు తయారు చేసిన 4గురిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ నిందితులను పట్టుకునేందుకు పని చేసిన తాండూరు డిఎస్పీ బాలకృష్ణ రెడ్డి, తాండూరు టౌన్ సీఐ సంతోష్ కుమార్, ఎస్సై శ్రీ రాములు,హెడ్ కానిస్టేబుల్ అంజద్, కానిస్టేబుల్స్ శివకుమార్, సాయప్ప, ప్రభులింగం, శబిల్ లను ప్రశంసించి, ప్రోత్సాహకాలు అందజేశారు.

## ధరణి పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



రైస్ మిల్లును పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**మొదటిపేజీ తరువాయి...** భూముల విస్తీర్ణంలో ఏవైనా తప్పులు దొర్లినట్ల యితే రైతుల ద్వారా తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి సరి చేయాలని ఆయన తెలిపారు. అనంతరం పరిగి పట్టణ కేంద్రంలోని వెంకట సాయి, శివశక్తి రైస్ మిల్స్ ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైస్ మిల్లర్లు లక్ష్యాలకు అనుగుణంగా సీఎంఆర్ ను వేగవంతం చేయాలన్నారు. ఎఫ్ సిఐ కి ఇచ్చిన గడువులోగా సిఎంఆర్ ను చేర వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆనందరావు, పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్ సుగుణ తదితరులు ఉన్నారు.

## పేదలకు ముఖ్యమంత్రి సహాయనిది



కీసర,మేజర్ న్యూస్: పేద ప్రజలను ఆదుకోవడం కోసం ముఖ్యమంత్రి సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. గోధుమకుంట గ్రామ సాహితి హరహర ఎంక్లేవ్ కి చెందిన పి.రవీందర్ రెడ్డి రూ. 33,000/- , ఎస్.పూజకి రూ. 27,500/- చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చామకూర మల్లారెడ్డి శనివారం గోధుమకుంట గ్రామ మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డికి అందజేశారు. ఆ ఇరువురి ఆర్థిక పరిస్థితి తెలిసిన మాజీ సర్పంచ్ గా ఆకిటి మహేందర్ రెడ్డి చేసిన కృషి ఫలితమే బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు చీర లక్ష్మయ్య పలువురు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను అందించండి

- విద్యార్థులు శ్రద్ధసక్తులతో విద్యనభ్యసిస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది : జిల్లా కలెక్టర్



పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 20) : ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మేడ్చల్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఇప్పటి వరకు నమోదైన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆయన ప్రజాపాలనలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని సంబంధిత శాఖల అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతం పోట్రు మాట్లాడుతూ ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అందించిన గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం విజయవంతంగా



విద్యార్థినుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే ప్రక్రియలో పొరపాట్లను సరిచేసుకునేందుకు ఈ ప్రజాపాలన సేవా కేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి ప్రక్కనే ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ఉపాధ్యాయులతో చర్చించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినిల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో కలెక్టర్ పాల్గొని ముచ్చటించారు. పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు మీ పిల్లలకు ఉపాధ్యాయులు అందించారా లేదా అని విద్యార్థినుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థినుల తల్లిదండ్రులకు ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మీ పిల్లలను స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన తర్వాత బాధ్యత తీసుకుని పిల్లలను చదివించాలన్నారు. మీ పిల్లలు శ్రద్ధాసక్తులతో విద్యను అభ్యసిస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులలో తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో దిలీప్ కుమార్, మేడ్చల్ తహసీల్దార్ శైలజ, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి, మండల విద్యాశాఖ వసంతకుమారి, మండల అభివృద్ధి అధికారి వసంత లక్ష్మితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

- సైబేజ్ ఆశా కంపెనీ ఎగ్జిక్యూటివ్ సిఎస్ఆర్ అనపురపు సురేష్



పూడూరు మేజర్ న్యూస్ (జులై 20)ః ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సైబేజ్ ఆశా కంపెనీ సి ఎస్ ఆర్ ఎగ్జిక్యూటివ్ సురేష్ అన్నారు. మండల పరిధిలోని దేవనోని గూడ దత్త గ్రామంలో మాజీ సర్పంచ్ బుచ్చన్న నాయకులు సీతారాంరెడ్డి నారాయణలతో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటింటికి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని గ్రామస్తులకు సూచించారు. దత్త గ్రామంలోని స్మశాన వాటికలో.300 మొక్కలు సీతాఫలం జామ నీలగిరి మొక్కలు నాటినట్లు తెలిపారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ సమతుల్యత ఏర్పడి సరైన సమయంలో వర్షాలు పడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని రక్షించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కిరణ్ కుమార్, గోపి, సత్యరాజు, గుల్షన్, తిరుపతి ,రాజశేఖర్ ,సంగమేష్, సంజయ్, దేవేంద్ర, వైష్ణవి, జ్యోతి, సిల్కి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బిర్యానీ లో బొద్దింక....హెూటల్ ను సీజ్ చేసిన అధికారులు



శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై,20): హెూటళ్లు కలుషిత ఆహారాలతో భోజన ప్రియులను హడలెత్తిస్తున్నాయి. బిర్యానీ లో బొద్దింక ప్రత్యక్షమవడం తో ఆ హెూటల్ ను తూంకుంట మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే..మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ రహదారిపై ఉన్న కృష్ణా హెూటల్ లో శ్రీనివాస్ రెడ్డి అనే కస్టమర్ బిర్యానిని ఆర్డర్ చేశారు. బిర్యానీ తింటుండగా బొద్దింక కన్పించింది. దీంతో శ్రీనివాస్ రెడ్డి తూంకుంట అధికారులకు మున్సిపల్ లో ఫిర్యాదు చేశాడు. శానిటేషన్ సిబ్బందితో కలిసి ఆర్ ఐ రేణుక తనిఖీ చేయగా హెూటల్ లో నాణ్యత పరిమాణాలు సరిగ్గా లేవని,కనుక సదరు హెూటల్ ను సీజ్ చేశామన్నారు.ప్రతి హెూటళ్లలో ఆకస్మిక తనిఖీలు జరుగుతాయని తెలిపారు.హెూటల్ యజమానులు నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి గా పాటించాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు ప్రసన్న, మౌనిక, బిల్ కలెక్టర్ మన్నె కిష్టయ్య, జవాన్లు నరేష్, ప్రవీణ్ రెడ్డి, జగన్నాథం లు పాల్గొన్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- పొంగిపొర్లుతున్న వాగులు, ఏరులు దాటే ప్రయత్నం చేయొద్దు
- చన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి



ఎస్ఐ మధుసూదన్ రెడ్డి

పూడూరు మేజర్ న్యూస్ (జులై 20)ః భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చన్గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రైతులు ప్రజలు భారీ వర్షాల కురుస్తున్నందున అవసరమైతే తప్ప బయటికి రావద్దని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ స్తంభాలు విద్యుత్ వైర్లను ముట్టుకోవద్దని సూచించారు రైతులు పంట పొలాలలో ఫోన్ మాట్లాడుకుంటూ వ్యవసాయ పనులు చేస్తే పిడుగులు పడి ప్రమాదం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువులు వద్దకు వెళ్లి సెల్ఫీలు తీయడం గాని కాలువలు దాటే ప్రయత్నం గానీ చేయరాదని అన్నారు. యువకులు సెల్ ఫోన్ మాట్లాడుకుంటూ అతివేగంతో డ్రైవింగ్ చేస్తే స్కిడ్ అయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. చిన్నపిల్లల తల్లిదండ్రులు రోడ్డుపై ఉన్న మ్యాన్ హోల్స్ గుంతలు పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు అత్యవసర పరిస్థితుల్లో ఉంటే వందకు డయల్ చేయాలని తెలిపారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి
- పంట ఋణమాఫీతో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం





కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 20): రైతును రాజు చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే రైతు ఋణ మాఫీ అని మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డిలు అన్నారు. రైతు నేస్తం పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల ఋణమాఫీ చేసిన సందర్భంగా కందుకూరు మండలంలోని అన్నోజిగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డిల్లి కృష్ణ ఆధ్వర్యంలో అన్నదాతల సంబురాలలో భాగంగా బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కార్నర్ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ.... అన్నం పెట్టే అన్నదాతలకు ఋణ విముక్తి చేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. దేశంలో రైతుల సంక్షేమానికి పని చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసకునే పరిస్థితి రాష్ట్రంలో ఇక ముందు ఉండబోదని, ఈ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలబడుతుందని అన్నారు. రేషన్ కార్డు లేని రైతుకు ఋణ మాఫీ అవుతుంది, ఆందోళన అవసరం లేదన్నారు. లక్షలోపు రైతులకు 6 వేల కోట్లు నిధులో ఖాతాలలోకి నేరుగా జమ చేసి మాఫీ చేయడం జరిగిందని అన్నారు. ఆగస్టు 15 లోపు రైతులందరికి ఋణమాఫీ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, అందుగుల సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు సుధాకర్, ఎడ్ల రాఘుమయ్య, రాములు, సాంబశివుడు, రామమకృష్ణ, మల్లేష్, గొ౹రెంకల యాదయ్య, రాములు ఆనంద్, డిల్లీ గిరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాడ్గుల విజయ డైరీ సామర్థ్యం పెంపుకు డిప్యూటి డైరెక్టర్‌కు వినతి

- ప్రస్తుత మున్న 8వేల లీటర్ల సామర్థ్యాన్ని 10వేల లీటర్లకు పెంచాలని విన్నపం
- సామర్థ్య పెంపుకు కావాల్సిన నిధులను ఎమ్మెల్యే కసిరెడ్డిద్వారా సమకూర్చుతామని డి.డికి నివేదన
- సానుకూలంగా స్పందించి ప్రతిపాధనలు పంపాలన్న డిప్యూటి డైరెక్టర్ శివాల్కర్‌యాదవ్
- విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డితో కలిసి వివరాలు వెల్లడించిన ఏఎమ్‌సి మాజీ చైర్మన్ బికెఆర్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 20): మాడ్గుల మండల కేంద్రంలో ప్రస్తుతమున్న 8వేల లీటర్ల బిఎంసియు విజయడైరీ సామార్థ్యాన్ని 10వేల లీటర్లకు పెంచి పాడిరైతుల అభ్యున్నతికి సహకరించాలన కోరుతూ శనివారం మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డితో కలిసి విజయడైరీ డిప్యూటి డైరెక్టర్ డాక్టర్ శివాల్కర్ యాదవ్‌కు విన్నపించినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 10వేల లీటర్ల సామార్థ్యంతో చిల్లింగ్ ట్యాంక్‌ను ఏర్పాటుచేస్తే సమీప గ్రామాల పాడిరైతులందరికి మేలు చేకూరుతుందని, సామర్థ్యపెంపుకు కావాల్సిన నిధులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా సమకూర్చుతామని ఈ సందర్భంగా ఉప సంచాలకులుకు విన్నపించగా సానుకూలంగా స్పందించి సొసైటి ద్వారా ప్రతిపాధనలు పంపితే తగిన చర్యలు చేపడ్తామని వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మాడ్గుల విజయడైరీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన బొజ్జ సాయిరెడ్డి షాద్‌నగర్ పట్టణంలోని విజయడైరీ ఉపసంచాలకులు డాక్టర్ శివాల్కర్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించినట్లు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వెల్లడించారు.

# చారిత్రాత్మక ఘట్టం రైతు రుణమాఫీ

★ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి

★ సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



మంచాల, మేజర్ న్యూస్ (జులై 20) : రైతు రుణమాఫీ అనేది చారిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ అమలు సందర్భంగా శనివారం రుణమాఫీ సంబరాల్లో భాగంగా మండలంలోని ఆరుట్ల గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కొంగర విష్ణువర్దన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, మాటిస్తే నిలబెట్టుకుంటుందని తెలిపారు. దేశంలోనే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఏకకాలంలో రైతులందరికి రైతు రుణమాఫీ చేయడం సువర్ణ అక్షరాలతో లికించదగ్గ విషయమన్నారు. ఆగస్టు 15 వరకు ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షుడు రావుల భాషయ్య, కిసాన్ సెల్ మండల అద్యక్షులు కావలి బుగ్గరాములు, నాయకులు దాసరమోని రమేష్, మార సురేష్, అంతటి రాజు గౌడ్, పాండాల యాదయ్య గౌడ్, ఎన్నుదుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ఎక్స్ పో వాల్ పోస్టల్ ఆవిష్కరణ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 20) : మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈనెల 26, 27, 28 తేదీలలో హైదరాబాద్ ఎల్బీనగర్ లో ఫోటో ఎక్స్ పో కార్యక్రమం నిర్వహించనుండగా శనివారం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఫోటో ఎక్స్ పో గోడపత్రికను తలకొండపల్లి మండల యూనియన్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ ఫోటో ఎగ్జిబిషన్‌కు మండలంలోని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ పాల్గొని ఫోటో ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు నరసింహ, ప్రధాన కార్యదర్శి మహేష్, కోశాధికారులు రమేష్, విజయ్, గౌరవ అధ్యక్షులు సుధీర్ రెడ్డి, రావుఫ్, రంగా ఆంజనేయులు, మహేష్, కిరణ్, వేణు, శీను, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా పరిషత్ స్కూల్ ఉపాధ్యాయుల వీడ్కోలు



మణికొండ, మేజర్ న్యూస్(జులై 20)ః మణికొండ మున్సిపల్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శనివారం ప్రధానోపాధ్యాయులు నిరంజన్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీలపై వెళ్తున్న ఉపాధ్యాయులు మల్లేష్, బాలక్రిష్టయ్య, చంద్రశేఖర్‌రెడ్డితో పాటు మరో ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. అనంతరం బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు శుభాకాంక్షలు చెప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వసంత్ చౌహన్, మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బీరప్ప, ఏర్పుల కుమార్, గంగాధర్, శ్రవణ్, రాజేష్‌తో పాటు విద్యార్ధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీని మర్యాదపూర్వకంగా కలిసిన సున్నపు వసంతం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 20) ఃతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దీపాదాస్ మున్షీని శనివారం టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేదలకు అందించే బాధ్యత మీపై ఉందని, రాష్ట్రస్థాయి కార్పోరేషన్ పదవుల్లో చైర్మెన్ పదవి ఇచ్చి న్యాయం చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జీ హామీ ఇచ్చారు.

# నేడు శ్రీరామ కాలనీలో బోనాల ఉత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై20):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో నేడు బోనాల ఉత్సవాలు నిర్వహించనున్నామని పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆషాడ మాసం బోనాల సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల రోజునేశ్రీరామ కాలనీలో ప్రతి సంవత్సరం బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ కాలనీలో గల అమ్మవారి ఆలయాలను రంగులతో అందంగా తీర్చిదిద్దారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు ఆలయ కమిటీ సభ్యులు.శనివారం 20న అమ్మవారిని అలంకరించి,21 ఆదివారం బోనాల పండుగను నిర్వహించనున్నారు.22సోమవారం ఫలహారం బండ్ల ఊరేగింపు ఉంటుందన్నారు.

# చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేద్దాం

★అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జోష్ణ



కొందర్గు, మేజర్‌న్యూస్ ( జూలై 20): చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం అని అంగన్వాడి సూపర్ వైజర్ జోష్ణ అన్నారు. శనివారం కొందుర్గ మండల పరిధిలోని ముట్పూరు అంగన్వాడి టీచర్ అనురాధ ఆధ్వర్యంలో అమ్మబాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారుల చేత అక్షరభ్యాసం చేయించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ...అంగన్వాడి బడికి వచ్చే చిన్నారులను ఆటపాటలతో చక్కటి చదువును నేర్పించాలని అన్నారు. చిన్నారులు రేపటిభవిష్యత్తుకు పునాదులు అవుతారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శారదమ్మ, శారద, వినోద, భారతి, చిన్నారులు పాల్గొన్నారు.

# తాండూరులో ఘనంగా సాగిన సాయిబాబా రథయాత్ర

● గురుపౌర్ణమి సందడి

● పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



తాండూరులో ఘనంగా సాగిన సాయిబాబా రథ యాత్ర.

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 20)ః తాండూరు పట్టణంలో శనివారం నాడు ప్రధాన వీదులగుండా సాయిబాబా రథ యాత్ర శోబాయమనంగా సాగింది. నేడు ఆదివారం నాడు జరుపుకునే గురు పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకొని సాయిబాబా రథ యాత్ర ఊరేగింపు చేపట్టారు. తాండూరు పట్టణ సమీపంలోని కోకట్ రోడ్ మార్గంలో ఉన్న షిర్డీ సాయిబాబా దేవాలయంకు సంబంధించిన భజన మండలి వారి అధ్వర్యంలో సాయిబాబా రథ యాత్ర,ఊరేగింపు చేపట్టారు. తాండూరు టౌన్ లోనీ అంబేడ్కర్ సెంటర్ లో ఉన్న భవాని మాత దేవాలయం నుండి ఈ రథ యాత్ర ఊరేగింపును ప్రారంభించారు. ఈ ఊరేగింపు అక్కడి నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన ప్రాంతాల నుంచి వెళ్లి సాయిబాబా దేవాలయంకు చేరుకుంది. ఈ రథ యాత్ర ఊరేగింపును మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న ,జిల్లా లైబ్రరీ మాజీ ఛైర్మన్ రాజు గౌడ్,సాయిపుత్ర హోమ్స్ అధినేత శంకర్ యాదవ్, బీసీ సంఘం నేత రాజ్ కుమార్ తదితరులు ప్రారంభించారు. ఆలయ పూజారి సుమన్ పంతులు స్వామి వారి రథ యాత్రలో ఉండి భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రథ యాత్ర ఊరేగింపు లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మర్పల్లి సాయిబాబ టెంపుల్‌లో ఉత్సవాలు



మర్పల్లి మేజర్‌న్యూస్ (జులై20)మర్పల్లి మండల కేంద్రంలో ఉన్న సాయిబాబ మందిరంలో నేడే గురుపౌర్ణమి ఉత్సవాలు జరగుతున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని ఉత్సవాన్ని జయప్రదం చేయాలనీ ఆలయకమిటి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయము 5-15 నిమిషములకు ధ్వజారోహన,కాకడ హారతి,7-30 సాయాబాబ గారికి మంగళస్నానము,8-15 శ్రీవారికి హోమము,12-15 మధ్యాహ్న హారతి,తీర్థ ప్రసాద వ ు ు లు ,అన్నదానము,6-15 లకు ధూప హారతి,7-30 నిహిషాలకు షేశారతి ,అనంతరం భజన కార్యక్రమములు ఉంటాయనీ భక్త జనులు సాయి సేవకులు అధిక సంఖ్యలో పాల్గోని గుపౌర్ణమి ఉత్సవాలను విజయవంతం చేయాలనీ ఆలయ కమిటి ఓ ప్రకటనలో తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ రుణమాఫీ డ్రామా..!

● ఏం సాధించారని సంబరాలు

● రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా ఈ సంబరాలు

● మండల మాజీ వైస్ ఎంపిపి మల్లేశం



దోమ మేజర్‌న్యూస్ (జులై 20)ః ఏం సాధించారని రుణమాఫీ సంబరాలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మండల మాజీ వైస్ ఎంపిపి మల్లేశం శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రభీ, ఖరీఫ్ లో చెల్లించాల్సిన రైతు భరోసా ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా.? రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా.? పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా..? అని నిలదీశారు. గత ఎన్నికల్లో రూ.2 లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కొర్రీల మీద కొర్రీలు పెడుతూ.. కొంతమందికే రుణమాఫీ చేయడం దుర్మార్గమన్నారు.రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్బిసి) లెక్కల ప్రకారం రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాల మొత్తం రూ.64 వేల కోట్లకు పై మాటే అని అన్నారు. అందులో 10వ వంతు మాత్రమే చెల్లించి సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఖరీఫ్,రబీ సీజన్ లో రైతులకు చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టి..ఆ డబ్బులో కొంత భాగాన్ని రుణమాఫీకి మళ్లించి.. రైతులకు మేలు చేసినట్లు ఫోజు కొడతారా..? అని ప్రశ్నించారు. ఎన్నికల హామీ మేరకు రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రుణమాఫీ డ్రామాలు తెరపైకి తెచ్చారని ఆయన మండిపడ్డారు.

# జూలై 30 వరకు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

● పరిగి మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ రెడ్డి



పరిగి మేజర్ న్యూస్ (జూలై 20)ః ఈ నెల 30 వ వరకు రైతు బీమా పథకం కొరకు కొత్త పట్ట పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని పరిగి మండల వ్యవసాయాధికారి ప్రభాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు జూలై 30 తేదీ వరకు వ్యవసాయ విస్తరణ అధికారికి రైతు నేరుగా వెళ్లి దరఖాస్తు చే సుకోవాలనిన ్సాచించార ు. 05-7-2024 వరకు వచ్చిన పట్ట పాస్ పుస్తకాలు మాత్రమే అర్హులని అదే విధంగా ఇంతకు ముందు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకొని వారు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుకు రైతు పట్ట పాస్ బుక్, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో దరఖాస్తు ఫారంలో రైతు సంతకం చేసి, వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని సూచించారు.

# రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం....

● రుణమాఫీ చారిత్రాత్మక నిర్ణయం ● వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ● నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



నవాబ్‌పేట్,మేజర్ న్యూస్ (జులై 20): రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయమని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ అన్నారు.శనివారం ఆయన సూర్య దినపత్రికతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికలలో ఇచ్చిన హమీ మేరకు రుణమాఫీ చేయడం వల్ల రైతుల కళ్ళల్లో ఆనందం కనిఫిస్తుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో రైతులకు రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేసి రైతులకు అన్యాయం చేసిందని అన్నారు.మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రుణామాఫీ చేసి చూపించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమన్నారు.మా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ త్వరలో చేసి చూపిస్తామని అన్నారు.ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరని ఆయన అన్నారు.అదే విధంగా భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు కరెంటు పోల్స్ దగ్గర కానీ వాగుల దగ్గర కానీ తగు జాగ్రత్తలు వహిస్తూ దూరంగా ఉండాలని అన్నారు. సాధ్యమైనంత వరకు తమ ఇండ్లు నుంచి బయటికి రావద్దని అన్నారు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో రావలసి వస్తే కరెంట్ పోల్స్ దగ్గరకు వెళ్లకుండా పారుతున్న వాగులు దగ్గరకు వెళ్లకూడదని ఆయన సూచించారు.

# ఘనంగా అంతర్జాతీయ చెస్ దినోత్సవం



శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో చెస్ (చదరంగం) పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 20): అంతర్జాతీయ చెస్ (చదరంగం) దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులకు చెస్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వంశీ మాట్లాడుతూ అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఎఫ్ఐడీఈ) జూలై 20, 1924న అంతర్జాతీయ చెస్ దినోత్సవంగా జరుపుకోవాలనే యునెస్కో సూచనలతో జూలై 20న చెస్ దినోత్సవం జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు. జీవితమే ఒక చదరంగం అంటూ చెస్ ఆటను నిజ జీవితానికి సూచికగా చెప్తారని వివరించారు. చెస్ ఆట మెదడుకు పదునుపెట్టి మనలో చురుకుదనాన్ని పెంచుతుందని, అద్భుతమైన వ్యూహాలు, అంకితభావం అవసరమని, ఈ ఆటలో ఒక రాజసం ఉంటుందన్నారు. ఆటలో గెలవాలంటే ఎత్తుకు పై ఎత్తులు వేయడం తెలిసి ఉండాలన్నారు. ప్రతీ విద్యార్థి చదరంగం యొక్క సూక్ష్మ నైపుణ్యాలను అభినందించడానికి, మెళకువలను నేర్చుకోవడంలో ఆసక్తిని పెంపొందించడానికి కొంత సమయం కేటాయించేందుకు అంతర్జాతీయ చెస్ దినోత్సవం ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపి నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలి

● మాజీ మంత్రి విజయ రామ రాజు



స్థానిక నాయకులతో మాజీ మంత్రి విజయ రామ రాజు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 20)ః
స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన పోటీ చేయడానికి నాయకులు సిద్ధంగా ఉండాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి విజయరామరాజు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్ లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో పార్టీ పుంజుకుంటుందని చెప్పారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 46 శాతం ఓట్లను పొంది 8 పార్లమెంట్ స్థానాలల్లో గెలుపొందడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పార్టీ గ్రామ స్థాయికి చేరిందన్నారు. పార్టీ కి దూరంగా ఉన్న వర్గాలను చేరదీసే బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. బిజెపి పార్టీ చాలా క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు. ఇతర రాజకీయ పార్టీలతో బిజెపి చాలా భిన్న మైన పార్టీ అని చెప్పారు. ప్రధాన మంత్రి నమ్మకంతో దేశ ప్రజలు మూడో సారి కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించినట్లు ఆయన చెప్పారు. చేవెళ్ల పార్లమెంట్ నుంచి ఎంపి గా గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఒక మంచి విజన్ ఉన్న వ్యక్తి అని అన్నారు. ఎంపి దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె. మాధవరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు కరుణం ప్రహల్లాద్రావు, టి. సదానంద్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, మారుతీ కిరణ్, యు. రమేష్ కుమార్, నాయకులు వడ్ల నందు, శంకరప్ప, విజయభాస్కర్ రెడ్డి, వివేకానంద రెడ్డి, నవీన్ కుమార్, అమరేందర్ రెడ్డి, వివిధ మోర్చా ల జిల్లా అధ్యక్షులు, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మోర్చా ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 77 సర్వేనంబర్‌లో ప్రభుత్వ భూమిని కాపాడాలి

## ★ఆర్డీవో, తాహసీల్దార్‌లకు వినతిపత్రం





కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 20): మండలంలోని పులిమామిడి రెవెన్యూ పరిధిలోని 77 సర్వేనంబర్‌లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆనేగౌని దామోదర్ గౌడ్ కోరారు. శనివారం కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి సూరజ్ కుమార్, తాహసీల్దార్ కె.గోపాల్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పులిమామిడి రెవెన్యూ సర్వేనంబర్లు 76,77,78,79 లలో పూర్ణ చంద్రారెడ్డి అను రియల్‌ఎస్టేట్ వ్యాపారి భూమి కొనుగోలు చేశారు. దీనిని ఆసరగా చేసుకుని 77 సర్వేనంబర్‌లో ఉన్న 7 ఎకరాల 13 గుంటల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. దీంతో పాటు పులిమామిడి నుండి గట్టుపల్లి గ్రామానికి నక్షబాటను సైతం కబ్జా చేశారని తెలిపారు. ప్రభుత్వ భూమిలో ఫాంలాండ్ చేసి క్రయవిక్రయాలు జరిపారని వివరించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టడమే కాకుండా విలాసవంతమైన గెస్ట్ హౌజ్,చేపల చెరువు, గొర్రెల షెడ్‌ను నిర్మించారన్నారు. అట్టి ఫాంలాండ్‌లో నిబంధలకు విరుద్ధంగా అభివృద్ధి పనులు, విద్యుత్ స్థంబాలు,30 -40 పీట్ల బీటీ రోడ్లు వేసారని, గజాలలో డబ్బులు తీసుకుని గుంటలలోరిజిస్ట్రేషన్లు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. గతంలో కందుకూరు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు విన్నవించుకున్న, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. 77 సర్వేనంబర్‌లోని ప్రభుత్వ భూమిని కాపాడి, నక్షబాట నుండి పులిమామిడి, ఆకన్‌పల్లి గ్రామాల ప్రజలకు రాకపోకల సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించి, భూమిని కబ్జా చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బుక్క పాండురంగారెడ్డి, చింతకింది రమేష్‌లు ఉన్నారు.

# రైతులకు ఏకకాలంలో 2లక్షల రూపాయల రుణమాఫీ చారిత్రాత్మకం

★ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్న అన్నదాతల కుటుంబాలు

★గత పాలకులు రైతులకిచ్చిన రుణమాఫీ హామిని అమలుచేయడంలో ఘోరంగా విఫలం

★ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి తీరుతుంది : యువజన కాంగ్రెస్ రాష్ట్ర నేత కొప్పుల శేఖర్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 20): అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ బహిరంగసభ వేదికగా ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ ప్రకటించిన 2లక్షల రూపాయల లోపు పంటరుణాల మాఫీని సమర్ధవంతంగా అమలుచేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నదాతల కుటుంబాలు జేజేలు పలుకుతున్నట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల శేఖర్‌గౌడ్ అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీకి శ్రీకారం చుట్టి ఇచ్చిన మాట నిలుపుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో శనివారం శేఖర్‌గౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ అన్నదాతల అభ్యున్నతిని కాంక్షించి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకమన్నారు. గత పదేండ్ల కాలంగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల లోపు పంటరుణాలు మాఫీ చేస్తామని హామినిచ్చి విడతల వారీ చెల్లింపుతో రైతుల పట్టాదారు పాస్‌బుక్కులు నేటికి కూడ బ్యాంకుల్లోనే ఉన్నట్లు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీతో విముక్తి లభించి పాస్‌పుస్తకాలు రైతుల చేతికి రానున్నట్లు ఆయన వెల్లడించారు. రుణమాఫీలో భాగంగా మొదటి దఫాగా లక్ష రూపాయల లోపు రుణాలను మాఫీ చేస్తూ వెలువరించిన లిస్టుల్లో పేర్లులేనివారు ఆందోళన చెందకుండ తమ తమ గ్రామాల వ్యవసాయ విస్థరణాధికారులను గాని బ్యాంకు అధికారులను గాని సంప్రదించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15 నాటికల్లా అర్హులైన ప్రతి రైతుకు 2లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేసి ఇచ్చిన మాట నిలుపుకుంటుందని కొప్పుల శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు.

# లార్డ్స్ పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 20): బి ఎన్ రెడ్డి నగర్ లోనీ లార్డ్స్ పాఠశాల ప్రాగంణంలో బోనాల ఉత్సాహాలు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆర్ ఎన్ రెడ్డి నగర్ లో లార్డ్స్ విద్యా వాణి పాఠశాలలో శుక్రవారం బోనాల పండుగను విద్యార్థులు ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులు ఊరేగింపుగా వెళ్లి బోనాలు అమ్మవారికి సమర్పించారు. ఊరేగింపులో పాల్గొన్న లార్డ్స్ పాఠశాల యాజమాన్యం చైర్మన్ సిద్ధాల బీరప్ప పాల్గొని ఆయన మాట్లాడారు..... పిల్లలు పోతరాజుల వేషధారణతో అలాగే అమ్మవారి వేషధారణతో దృశ్యం చేస్తూ అందర్నీ ఎంతగా ఆకర్షించారని కొనియాడారు. బోనాల యొక్క ప్రత్యేకతలు తెలియజేస్తూ ప్రజల ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు. అలాగే చైర్మన్ బెర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తల్లిదండ్రుల ప్రోత్సాహం పిల్లలకు ఎంతో అవసరమని సంస్కృతి సంప్రదాయాలు ప్రాముఖ్యత గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిషన్ రావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి విద్యార్థులు లార్డ్స్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య శాఖను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

★పిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

★ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మత్స్యకార్మిక సంఘం నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 20): రాష్ట్రంలో మత్స్య కార్మికుల సంఘాలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పిషరీస్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. శనివారం ఆయన జన్మదినం పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు దోస వెంకటేష్ ముదిరాజ్, కందుకూరు మండల అధ్యక్షుడు పులిగాజుల లింగం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గ్రామాలలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పాటుకు కృషి చేయాలని, ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను అందించాలని అన్ని గ్రామాలలో మార్కెటింగ్ సొసైటీలు, మహిళా సొసైటీలను ఏర్పాటు చేసిఏ విధంగా కృషి చేయాలని కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సన్నీళ్ల వెంకటేష్, కాకి రాములు, రమేష్, సతీష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బోనాల సందర్భంగా రోడ్లకు మరమ్మతులు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 20):బోనాల పండుగ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది రోడ్లకు మరమ్మత్తులు చేశారు. శ్రీ రామ కాలనీలో బోనాల పండుగను పురస్కరించుకొని మున్సి పల్ కమిషనర్ వాణి రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి రోడ్లకు, డ్రైనేజీ పనులకు శనివారం తాత్కాలిక మరమ్మత్తులు నిర్వహించారు.వర్షాల కారణంగా కాలనీలో ఎక్కడైతే రోడ్లు గుంతలుగా ఏర్పడ్డాయో అక్కడ కంకరను వేసి గుంతలను పూడ్చారు.అలాగే ప్రధాన రహదారిలో గల డ్రైనేజీ లీకేజీలకు మరమ్మత్తులు చేశారు.బోనాల పండుగ వేల కాలనీలోని ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్, రజినీకాంత్, శ్రీను మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా బోయిని రవీందర్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 20) : భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా శంషాబాద్ మండలం పెద్దగోల్కోండ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు బోయిని రవీందర్ ముదిరాజ్‌ని నియమించారు. భారతీయ జనతా పార్టీ సిద్దాంతం, ఆదర్శాలకు, అంకితమై, నీతి, నిజాయతీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తు... సహచర కార్యకర్తలతో పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని మీ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను గుర్తించి బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు ఉధ్యామాలు చేపట్టడం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు బీజేపీ పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచి అన్ని వర్గాల్లో పార్టీని మరింత విస్తరించడానికి మీ వంతు కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గందమల్ల ఆనంద్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఓబీసీ మోర్చా కార్యవర్గం సభ్యులు బోయిని రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతు... నా పనితనాన్ని గుర్తించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ పార్టీ పెద్దలు నామీద నమ్మకముంచి నాకు అప్పగించిన గురుతమైన బాధ్యతను పార్టీ ఆదేశాల మేరకు తప్పకుండా నా వంతు బాధ్యతను సక్రమంగా నిర్వమిస్తానని నిరంతరం ప్రజా బాహుళ్యంలో వుంటు అన్ని వర్గాల ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషిచేస్తు భారతీయ జనతాపార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి నా శాయశక్తుల కృషి చేస్తానని బోయిని రవీందర్ ముదిరాజ్ అన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నామినేషన్ దాఖలు చేసిన సభావట్ రాజేందర్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 20) : మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ కర్కాస్ తాండకు చెందిన కాంగ్రెస్ యువ నాయకులు సభావట్ రాజేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షు పదవికి శనివారం ఆన్లైన్లో నామినేషన్ దాఖలు చేసినట్లు రాజేందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలలో గత పది సంవత్సరాలుగా క్రియాశీలంగా పనిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుండి విద్యార్థుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో యూనివర్సిటీలో ఉద్యమాలు చేసిన రాజేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల కోసం సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పినట్లుగానే నేడు రుణ మాఫీ చేశారన్నారు. రైతు బాంధవుడు, రైతు సమస్యలు ఎరిగిన వాడు, రైతు కష్టాలను దగ్గరుండి చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబందించిన పంట రుణాలను అది కూడా ఏకకాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్ రెడ్డి ఒక్కరేనన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే కొన్నీ గ్యారెంటీలను అమలు చేశామని అన్నారు. ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ముందుగా రూ.1లక్ష వరకు రుణ మాఫీ చేయడం జరిగిందని, ఈ నెలాఖరు వరకు 1.5 లక్షలు, ఆగస్టు 15 నాటికి మొత్తం 2 లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. రుణ మాఫీ చేసిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవవంత్ రెడ్డిలకు రాష్ట్ర ప్రజలంతా రుణ పడి ఉంటారని రాజేందర్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యామైన విద్య.....

- ప్రతి విద్యార్థికి సౌకర్యాల కల్పన
- డిజిటల్ క్లాసులను సద్వినియోగం చేసుకోవాలి
- పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా తల్లిదండ్రులు కృషి చేయాలి
- వికారాబాద్ జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి



తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న విద్యాధికారి రేణుకాదేవి.



సమావేశంలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు.

కోటపల్లి,మేజర్ న్యూస్(జూలై 20): ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి మంచి విద్యతో పాటు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుక దేవి అన్నారు. శనివారం కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రభుత్వం విద్య అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని అందులో భాగంగానే అమ్మ ఆదర్శ పాఠశాల అనే పేరుతో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల గదులను రిపేర్ చేయించి ప్రతి పాఠశాల గదిలో విద్యుత్ దీపాలతో పాటు ఫ్యాన్లు, తాగునీటి వసతి లను కల్పించడం జరుగుతుందన్నారు.ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని ప్రతి తల్లిదండ్రి గుర్తుంచుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి ఫెయిల్ అయిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు విద్యా బోధన చేయడం విద్యార్థులకు నష్టం జరుగుతుందని, అదే ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అందరూ గుర్తించుకొని ప్రభుత్వ పాఠశాలల్లోనే మీ మీ పిల్లలను చేర్పించేలా కృషి చేయాలన్నారు. నక్కను చూసి కుక్క వాత పెట్టుకున్నట్లు పైసలు ఉన్నోడు వారి పిల్లలను ప్రైవేట్ లో చేర్పించడానికి చూసి పేదోడు కూడా ప్రైవేటు బాట పట్టి ఫీజులు కట్టలేక మధ్యంతరన్న చదువులను నిలిపి వేసుకున్న విద్యార్థుల సంఘటనలను అక్కడక్కడ జరుగుతుండడాన్ని చూసేమని, ప్రైవేటుకు పంపిన పిల్లలను ఇంటికి రాగానే ఎలా రివిజన్ చేయిస్తామో... ప్రభుత్వ బడిలో చదివించే పిల్లోడిని కూడా అలా రివిజన్ చేస్తే ఉత్తమ విజయాలను వెలికి తీయవచ్చు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించడం వల్లనే వారు చదువులో వెనుకబడి పోతున్నారని, ప్రతి విద్యార్థి పై ఫోకస్ చేసి రివిజన్ చేస్తే ప్రైవేటు కంటే అద్భుతంగా విజయాలను సాధించవచ్చు అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులకు నోట్ పుస్తకాలు , షూ, దుస్తులు అదే పాఠశాలలో కొనుగోలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా కృంగిపోతున్నారు. అదే ప్రభుత్వ పాఠశాలల్లో నోటు పుస్తకాలతో పాటు దుస్తులను అందించి మధ్యాహ్నము రుచికరమైన భోజనాన్ని కూడా అందిస్తుందని అన్నారు. దీంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ స్క్రీన్ లను ఏర్పాటు చేసి డిజిటల్ క్లాసులను కూడా నిర్వహిస్తుందని అన్నారు. అందుకు ప్రతి తల్లిదండ్రి ప్రైవేట్ కు, ప్రభుత్వ బడులకు మధ్యనున్న తేడాను తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించి మంచి విద్యను అభ్యసించేలా మీరు కృషి చేయాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలకు మీ పిల్లలను పంపించి ఫీజులు కట్టక ఇబ్బంది పడే కంటే ప్రభుత్వ పాఠశాలలకు పంపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెను పరిశీలిస్తూ... వివిధ రకాల ఆకుకూరలను, కూరగాయలను కిచెన్ గార్డెన్ లో పెంచడం విద్యార్థులకు ఆరోగ్య సూత్రాల్లో భాగమేనని గుర్తుచేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, మోహన్,వెంకట నరసింహారెడ్డి, తిరుమలయ్య, మల్లేశం, కే లక్ష్మణ్, యాస్మిన్ బేగం, సి అంజయ్య, బి యాదవ రెడ్డి, ఫాతిమా బేగం, శివప్రసాద్, వెంకటేశం, ఏ నవీన్ రాజ్ కుమార్, శ్రీనివాస్, గోపాల్, పతంగే అనిల్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణతో పాటు కుక్కల బెడద తప్పించే విధంగా కౌన్సిల్ చర్యలు

- పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 20) : దోమల నివారణతో పాటు ప్రజలకు కుక్కల బెడద తప్పించే విధంగా కౌన్సిల్ తగు చర్యలు తీసుకుంటున్నామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలోని సమావేశం హాల్‌లో కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్మన్ కొండల్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ మేరకు పలు అభివృద్ధి పనులకు 24లక్షల నిధులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. మున్సిపాలిటీలో బోనాల పండగ నిర్వాహణ, విద్యుత్ దీపాల ఏర్పాటు, సీజనల్ వ్యాదులు, దోమల నివారణ చర్యలతో పాటు ప్రజలకు కుక్కల బెడద తప్పించడానికి ప్రత్యేక చర్యలపై చర్చించినట్లు పేర్కొన్నారు. దోమల నివారణకు ఫ్యాకింగ్ చేయాలని, మున్సిపాలిటీ వాహణాలకు జిపిఎస్ సిస్టంను అమరుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బాలగోని వెంకటేష్ గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సామల శ్రీలత, అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, సుర్వి రవీందర్, సుర్వి సుధాలక్ష్మి, మున్సిపాలిటీ ఏఈ మహిపాల్, శానీటరి ఇన్స్‌ఫెక్టర్ వాణి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కౌన్సిల్ సభ్యులు, అధికారులు.

# రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తాం....

- జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ధరణి సమస్యలు పరిష్కరిస్తాం
- కుల్కచర్ల తహసీల్దార్ మురళీధర్

కుల్కచర్ల,మేజర్‌న్యూస్(జూలై20):మండలంలోని రైతుల భూ సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తహసీల్దార్ మురళీధర్ తెలిపారు.తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... మండలంలోని రైతుల భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారని ఆయన తెలిపారు.తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ధరణి ఫైల్స్ అన్నింటిని కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ధరణి సమస్యలు ఏమైనా తమ దృష్టికి తీసుకువస్తే తహసిల్దార్ కార్యాలయం సిబ్బందికి ఆదేశించి ధరణి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.



## ప్రభుత్వ సలహాదారులు కేశవరావును కలిసి శుభాకాంక్షలు తెలిపిన పరిగి ఎమ్మెల్యే టీఆర్ఆర్

- కేశవరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్



పరిగి మేజర్ న్యూస్ (జూలై 20): నగరంలోని సెక్రటరీయట్ లో ప్రభుత్వ సలహాదారులుగా బాధ్యతలు స్వీకరించిన కె.కేశవరావు ను శనివారం డిసిసి అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్‌గా రాధిక గుప్త



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 20): హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్)గా విధులు నిర్వహించిన రాధిక గుప్తాను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ గా (లోకల్ బాడీస్) బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎచ్‌పి గ్యాస్ సిలిండర్‌లో నీళ్లు..!

- ఆశ్చర్యపోయిన వినియోగదారుడు
- పీరంపల్లి గ్రామంలో చోటు చేసుకున్న సంఘటన
- స్పందించని అంభికా గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు



గ్యాస్‌నుండి నీళ్లు పడుతున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 20): ఎచ్‌పిగ్యాస్ సిలిండర్‌లో నీళ్లు వచ్చిన సంఘటన మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే.. పీరంపల్లి గ్రామానికి చెందిన ఎం. అనుసుజ గ్యాస్‌బుక్ చేసింది. ఈ నెల 25న అంభికా ఎచ్‌పి గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు ఇంటికి గ్యాస్‌ను తెచ్చి ఇచ్చారు. ఆ రోజు నుండి ఆ ఫుల్ గ్యాస్ వాడుకలో ఉండగా 8 రోజులకే మంట ఆగిపోయింది. దీంతో వినియోగదారులు అనుసుజ కుటుంబ సభ్యులు గ్యాస్ సిలిండర్‌ను పరిశీలించారు. ఆ సిలిండర్‌ను వంపి చూడగా అందులో నీళ్లు ఉన్నట్లు గమనించారు. దీంతో వారు వికారాబాద్‌లో ఉన్న అంభికా ఎచ్‌పి గ్యాస్ ఏజెన్సీ వారికి సమాచారం ఇచ్చారు. వారు స్పందించకపోవడంతో గ్యాస్ హెల్ప్‌లైన్ కు ఫిర్యాదు చేశారు. అయితే వికారాబాద్‌లో ఉన్న అంభికా ఎచ్‌పి గ్యాస్‌ఏజెన్సీ నిర్వహకులు వినియోగదారులకు సరైన విధంగా సరఫరా చేయడం లేదని వారిపై స్థానిక ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

- ప్రధాన ఉపాధ్యాయులు పాండు రంగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 20):విద్యార్థుల పట్ల తల్లితండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు పాండురంగయ్య పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పాండురంగయ్య మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలన్నారు. విద్యార్థుల హోం వర్క్ పరిశీలించాలి ఫోన్ కు దూరంగా ఉంచాలన్నారు. అందరి సహకారంతో పదవ తరగతిలో ఉన్న విద్యార్థులను పూర్తి స్థాయిలో టెన్ బై టెన్ కు ప్రయత్నిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సుధా రాములు, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, సరిత, రుక్మిణి, శివ శంకర్, యాదయ్య, శ్యాంసుందర్, మహమూద్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, శంకర్, లక్ష్మణ్, రాములు, రాఘవేందర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని సీఎంకు వినతి



- కేశవరావుకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 20) :చేవెళ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అదేవిధంగా డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా ప్రమాణస్వీకారం చేసిన కె.కేశవరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బల్వంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ముఖ్యమంత్రిను కలిసిన ఎమ్మెల్యే, నాయకులు

# కొడంగల్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

- అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలి
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 20): కొడంగల్ మున్సిపల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఆకస్మికంగా పర్యటించి తనిఖీ చేశారు. కొడంగల్ పట్టణంలోని హనుమాన్ దేవాలయం సమీపంలోని వడ్డెరగల్లీ ఓ కుటుంబ సభ్యులతో కలెక్టర్ మాట్లాడుతూ గృహజ్యోతి పథకంలో జీరో విద్యుత్ బిల్లు వస్తుందా, గ్యాస్ సిలిండర్ సబ్సీడిపై అడిగి తెలుసుకున్నారు. జీరో బిల్లు వస్తుందని లబ్ధిదారులు తెలపగా గ్యాస్ సిలిండర్ సబ్సీడికి సంబంధించి బ్యాంకు ఖాతాలో చూసుకోవాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి పథకం వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా నూతనంగా నిర్మిస్తున్న మున్సిపాలిటీ భవనాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.కొడంగల్ మున్సిపల్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల గురించి అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ పర్యటనలో కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల గురించి అధికారులతో అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

# పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పట్టించుకొని ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు
- గ్రామల్లో పారిశుద్ధ్య లోపంతో రోగాలు ప్రబలే అవకాశం
- జిల్లా అధికారులు పట్టించుకోవాలంటున్న ప్రజలు



గ్రామాల్లో నెలకొన్న పారిశుద్ధ్యం

కుల్కచర్ల,మేజర్ న్యూస్(జూలై20):పాలకుల పర్యవేక్షణ లోపంతో గ్రామ పంచాయతీలో నిధులు విధులు లేక ప్రత్యేక అధికారుల పాలనలో పల్లెలన్నీ పారిశుద్ధ్య లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామ పంచాయతీల పర్యవేక్షణలో గ్రామపంచాయతీలను అధికారులు,పాలకులు పర్యవేక్షించకపోవడంతో పారిశుధ్యం గురించి ఎవరు పట్టించుకోకపోవడంతో మండల పరిధిలోని గ్రామాలలోని ప్రజలందరూ పారిశుధ్ధ్యం లేకపోవడంతో రోగాలబారిన పడుతున్నారు. అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. డెంగు, మలేరియా,చికెన్ గున్యా వంటి వ్యాధులతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాలకులు పట్టించుకోకపోవడంతో అధికారుల పర్యవేక్షణలో లోపం కారణంగా గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొన్నయని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామాల్లోని వీధులని బురదమయం కావడంతో సీజనల్ వ్యాధులతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. రాజకీయ నాయకులకు,అధికారులకు ఎన్నిసార్లు తమ గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని ప్రజలు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోవడం లేదని మండలంలోని గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే సమయం కావడంతో పారిశుద్ధ్యన్ని నిర్వహించాలని ప్రజలు పేర్కొంటున్నారు.



నివాస ప్రాంతాల్లో నిలిచిపోయిన వర్షపు నీరు.

# కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు....

★జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి



కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,మేజర్ న్యూస్(జూలై 20): కలెక్టరేట్‌లో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఇప్పటికే మున్సిపల్ పట్టణాలతో పాటు, అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయాలలో ప్రజా పాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. వివిధ పనుల నిమిత్తం, సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐ.డీ.ఓ.సీ (కలెక్టరేట్)కు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేకపోతున్న అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిచేయించుకోవచ్చని సూచించారు. కలెక్టరేట్లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కలెక్టరేట్లో అందుబాటులోకి తెచ్చిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్, గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఎల్.పీ.జీ కస్టమర్ ఐడి, మొబైల్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

## సివిల్‌సప్లయీస్, విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో 6వేల లీటర్ల కల్తీ డిజీల్ సీజ్

- 6వేల లీటర్ల కల్తీ డిజీల్ తరలిస్తున్న ట్యాంకర్లు, నిల్వ ఉంచిన స్టోరేజ్ ట్యాంక్‌ల సీజ్
- వివరాలు వెల్లడించిన నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్



అధికారులు సీజ్ చేసిన కల్తీ డిజీల్ ట్యాంకర్

నందిగామ, మేజర్‌న్యూస్ (జూలై 20): నందిగామ మండల పరిధిలోని అపెక్స్ బయో డిజీల్, సీతల్ ఫ్యాక్టరీ నుండి కల్తీ డిజీల్ తరలిస్తున్నట్లు అందిన విశ్వసణీయ సమాచారం మేరకు శుక్రవారం రాత్రి సివిల్ సప్లయీస్ అధికారులు, విజిలెన్స్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగి బి. వెంకటేష్ ప్రసాద్‌తో కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి 6వేల లీటర్ల కల్తీ డిజీల్ తరలిస్తున్న ట్యాంకర్‌తో పాటు కంపెనీలో అదే నంబర్ కలిగిన మరో వాహనం, పెద్ద వాహనం, 6 స్టోరేజీ ట్యాంకులను సీజ్ చేసినట్లు నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు శుక్రవారం రాత్ర అందాజ 8గంటల సమయంలో అపెక్స్ బయో డిజీల్, సీతల్ ఫ్యాక్టరీ నుండి టిఎస్ 07 యుఎమ్9499 నంబర్ గల ట్యాంకర్ బయటరాగా దానిని తనిఖీ చేసిన అధికారుల బృందం సదరు ట్యాంకర్‌లో కల్తీ డిజిల్‌ను గుర్తించి డ్రైవర్ షరీఫ్ అహ్మద్‌ను విచారించగా అతను తెలిపిన వివరాల మేరకు అధికారులు అపెక్స్ బయో డిజల్ , సీతల్ ఫ్యాక్టరీలో సోదాలు నిర్వహించగా అక్కడ కూడ టిఎస్ 07 యుఎమ్9499 నంబర్ కలిగిన మరో ట్యాంకర్ ఉండి అందులో 6వేల లీటర్ల కల్తీ డిజీల్‌ను గుర్తించి సీజ్ చేసినట్లు సి.ఐ తెలిపారు. అదేవిధంగా కంపెనీ ఆవరణలో మరో పెద్ద ట్యాంకర్‌తో పాటు కల్తీ డిజీల్ నిల్వ ఉన్న 6 ట్యాంకులను సీజ్ చేసినటు, సదరు కంపెని యజమాని అరుణ్ సోలంకి అని విచారణలో గుర్తించినట్లు సి.ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ ప్రసాద్ వెల్లడించారు.

## హిమాయత్‌సాగర్ చెరువులో కట్టమైసమ్మకు ప్రత్యేక పూజలు చేసిన మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్



పూజల్లో పాల్గొన్న మేయర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 20) : వర్షాలు బాగా కురిసి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రజలకు తాగునీరు సమృద్ధిగా అందాలని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ ఆకాంక్షించారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్ కట్టమైసమ్మ అమ్మ ఆలయం వద్ద డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో హిమాయత్‌సాగర్ నిండుకుండలా మారాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. హిమాయత్‌సాగర్ నిండిపోయి నగర వాసులకు నీరు సమృద్ధిగా అందాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాము, అస్లాం, ప్రశాంత్, ఖాజా, నరేందర్, టింకు, గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న కౌన్సిలర్ శంకర్‌నాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 20): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ మూడో వార్డులో ఈశ్వరయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ ఆయన కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## ఎంపిడిఓ రామకృష్ణ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 20):ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు. భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. నాటిన ప్రతీ మొక్కను బాధ్యతగా సంరక్షించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపివో కరీం, సూపరింటెండెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, శైలజ, రాధ, అనిత, మైమున, అశోక్ కుమార, సంతోష్, లక్ష్మి నారాయణ, కంప్యూటర్ ఆపరేటర్



మొక్కలు నాటుతున్నా ఎంపీడీవో రామకృష్ణ నాయక్.

వి.రాజశేఖర్ చారి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకిచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి





ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 20): ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగుల కోసం అనేక హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ హామీల అమలులో జాప్యం చేస్తూ ప్రశ్నిస్తున్న నిరుద్యోగులను అవహేళన చేస్తూ నిర్భాంధాలకు గురి చేయడం తగదని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. నగరంలో బిజెవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అధికారమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారంలో సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదికగా యూత్ డిక్లరేషన్‌లో నిరుద్యోగుల కోసం అనేక హామీలను గుప్పించి, అధికారంలోకి వచ్చాక అవన్నీ మరిచారని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరుద్యగులు, వారి పక్షాన విపక్షాలు చేస్తున్న పోరాటాలను అపహాస్యం, అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. గ్రూప్-2 ఉద్యోగాల సంఖ్యను 783 నుండి 2000 పెంచాలని, గ్రూప్-3 ఉద్యోగాల సంఖ్య 1365 నుండి 3000 పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు రూ.4వేల నిరుద్యోగభృతి వెంటనే ఇవ్వాలని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలండర్ ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవులు పొందిన బల్మూరి వెంకట్, తీన్మార్ మల్లన్న, పదవి కోసం కోదండరాం పెదవులను ముసుకొని కూర్చోవడం దుర్మార్గమని అన్నారు.

# ఉపాధ్యాయురాలు మంగమ్మకు వీడ్కోలు సమావేశం



దోమ, మేజర్‌న్యూస్ (జులై 20): మండల పరిధిలోని మల్లేపల్లి తాండ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మల్లేపల్లి తాండ పాఠశాలలో సి.మంగమ్మ మేడం సుమారు 9సంరాలు విధులను నిర్వహించి బదిలీపై వెళ్లారు. వారికి శనివారం మల్లేపల్లి తాండ స్కూల్ లో ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామ ప్రజలు, విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు మంగమ్మ మాట్లాడుతూ... చాలా సుదీర్ఘకాలం ఈ పాఠశాలలో సేవలను విద్యార్థులకు అందించడం జరిగిందని చదువు నేర్పిన విద్యార్థులు ఇప్పుడు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. ఈ పాఠశాల నుండి బదిలీపై వెళ్తున్నందుకు చాలా బాధగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయుడు ప్రశాంత్ మాట్లడుతూ... ఉపాధ్యాయులకు బదిలీలు సహజం అని మనం ఏస్కూల్ పనిచేసిన విద్యార్థులకు మార్గదర్శనీగా ఉండాలని విద్యార్థులకు న్యాయం చేయడంలో ఎక్కడ వేనకడుగు వేయరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ చేర్మెన్ మల్లమ్మ, మాజీ చేర్మెన్ నిర్మల, అంగన్వాడీ టీచర్ బుజ్జమ్మ,గ్రామ యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గోరింటాకుతో ఆరోగ్యం శ్రేయస్కరం

### ఆషాడం మాసంలో గోరింటాకు అందరు తప్ప కుండా పెట్టుకోవాలి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 20): ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకొంటే ఆరోగ్యనికి శ్రేయస్కరంగా ఉంటుందని దోమ గ్రామ సీతమ్మ గ్రూప్ మహిళా సభ్యులు అన్నారు.దోమ మండల కేంద్రంలో హనుమాన్ ఆలయంలో ఆషాడమాసము సందర్భంగా మహిళాలు గోరింటాకు కార్యక్రమన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శరీర ఉష్ణోగ్రతను సమతుల్యంలో ఉంచడానికి గోరింటాకు ఎంతో దోహద పడుతుందని అన్నారు. గోరింటాకులో ఉన్న మెండు ఔషధ గుణాలు రోగ నిరోధక శక్తిని పెంచి వర్షాకాలంలో చర్మవ్యాధులు రాకుండా దివ్య ఔషధంగా పనిచేస్తోందన్నారు. అనంతరం మహిళలందరు పసుపు కుంకుమలతో జీవించాలని ఆషాడ మాసం మొక్క గోరింటాకు ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతమ్మ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# అయినాపూర్ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్



దోమ, మేజర్‌న్యూస్ (జులై 20): దోమ మండల పరిధిలో అయిన పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో పేరెంట్స్ మీటింగ్ ప్రధానో ఉపాధ్యాయులు బాబు చంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూల్ లోపల కొన్ని సమస్యలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క తల్లిదండ్రులతో కొన్ని విషయాలు చర్చించారు. పిల్లల యొక్క భవిష్యత్తు మాపై వదలండి అని వారి చెప్పడం జరిగింది. అదేవిధంగా మాజీ ఎంపీటీసీ విజయ ఆంజనేయులు మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పై అధికారులకు మరియు నేను కూడా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ముదిరాజ్ అధ్యక్షులు మేకల గోవర్ధన్, మైబాయ్య, సుభాన్, కారోబార్ శ్రీశైలం, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న పాత సామాగ్రి వేలం పాట

### మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 20): ఈ నెల 23న వికారాబాద్ మున్సిపల్‌లో పాడైన సామాగ్రిని వేలం పాట నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ జాకిర్ అహ్మద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వికారాబాద్ మున్సిపల్‌కు సంబంధించి పాడైన 13 ఎలక్ట్రికల్ వాహనాలు, 15 డంపల్ బిన్స్, పారిఉద్ధ్య పరికరములు ఇతర సామాగ్రిని వేలం వేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 23 ఉదయం 11.00 గంటలకు వికారాబాద్ మున్సిపల్‌లో వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు పీజు డిపాజిట్ రూ. 10 వేలు మున్సిపల్ పేరిట 23వ తేదీలోపు జమ చేయాలని సూచించారు. ఈ వేలం పాటలో డిపాజిట్ చేసిన వారు మాత్రమే పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 7702079917 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక దాడులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 20): అనుమతులు లేకుండా ఓ ఈవెంట్ లో మద్యం సరఫరా చేస్తున్నారన్న సమాచారంతో ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడి చేసి కేసు నమోదు చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం నాడు ఎక్సైజ్ శాఖ అధికారులు వరుస దాడులు, తనిఖీలు చేసి గంజాయి, గంజాయి చాక్లెట్లు సైతం స్వాధీనం చేసుకున్నారు. మల్కాజిగిరి చెంగిచెర్ల ప్రాంతంలో గంజాయి అమ్మకాలు చేపడుతున్నారని పక్కా సమాచారంతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో నలుగురు గంజాయి నిందితులను అదుపులోకి తీసు కుని వారి వద్ద నుంచి 1.7 స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా కీసర పరిసర ప్రాంతాలు 263 గ్రాముల గంజాయి తో పాటుగా 390 గంజాయి చాక్లెట్లను తనిఖీలలో పట్టుకున్నారు. కీసర ఎక్సైజ్ శాఖ పరిధిలో లా ఫ్యామిలీ రిసార్ట్‌లో అనుమతులు లేకుండా ఓ ఫంక్షన్‌లో మద్యం సరఫరా చేస్తుండటంతో మెరుపు దాడి చేసి కేసు నమోదుతో పాటుగా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారని తెలుసింది.

# చెట్లతో సమతుల్య వాతావరణం

### ● ఇంటి ఇంటికి మొక్కలు నాటాలి ● మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె.రాజిరెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 20): చెట్ల పెంపకంతోనే సమతుల్య వాతావరముంటుందని దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి అన్నారు. శనివారం దోమ మండల కేంద్రం గ్రామపంచాయతీ ఆవరణలో హోంసీడ్ ప్లాంటేషన్ లో బాగంగా జరిగిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపిడిఓ మహేష్ బాబు, ఏంపిఓ సోమలింగం, మాజీ గ్రంథాలయ సభ్యులు బంగ్లా యాదయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి చెంద్ర శేఖర్, మహిళ సంఘాల నేతలు అంగన్వాడీ టీచర్ల తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటి ముందు రెండు మొక్కల పెంపకానికి మహిళా మణులు కృషి చేయాల్సిన అవసరం ఉందని,అందుకు సంఘాల బాధ్యులు కూడా చొరవ చూపాలని కోరారు.ప్రత్యేక అధికారి మొక్కల పంపిణీ వివరాలూ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో విఓఏలు మాధవి, అంగన్వాడీ టీచర్లు, అసిస్టెంట్ నర్సింలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లగుట్టతాండలో ఒకే స్థంభంపై నుండి మూడు విద్యుత్ లైన్లు

- ప్రమాదాలు చోటుచేసుకొని తరుచూ విద్యుత్ సమస్యలతో అల్లాడుతున్న తాండవాసులు
- వెంటనే సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి విద్యుత్‌శాఖకు చేసిన ఆదేశాలు బుట్టదాఖలు
- వివరాలు వెల్లడించిన ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 20): ఒకే స్థంభంపై నుండి మూడు విద్యుత్ లైన్లు ఉండడంతో గత యేడాది కాలంగా తరుచూ ప్రమాదాలు చోటుచేసుకొని గిరిజనతాండ ప్రజలు అవస్థలు పడుతున్నట్లు మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెట్లగుట్టతాండకు చెందిన లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు నేనావత్ బాలునాయక్ తెలిపారు. సమస్య పరిష్కారానికి విద్యుత్‌శాఖ మండల, డివిజనల్ అధికారులకు పలుమార్లు తాండవాసులు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో చెట్లగుట్టతాండవాసులు తమ సమస్యను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించినా అధికారులు బేఖాతరు చేస్తున్నట్లు బాలునాయక్ వివరించారు. ఈమేరకు చెట్లగుట్టతాండలో శనివారం బాలునాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఒకే స్థంభంపై నుండి ప్రవాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లతో తాండవాసుల సమస్యలను వివరించారు. ఈదు రుగాలులు, వర్షాకాల నేప. ద్యంలో ఈ స్థంభంపై ఉన్న వీధిలైట్ ఫెయిల్ అయితే దానిని మార్చడానికి సైతం ఇబ్బందులు తప్పడం లేదన్నారు. వెంటనే విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ఒకే స్థంభంపై ప్రమాదకరంగా ఉన్న వైర్లను మార్చేలా చర్యలు చేపట్టని పక్షంలో మాడ్గుల విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట తాండవాసులతో కలిసి ఆందోళన చేపడ్తామని బాలునాయక్ హెచ్చరించారు.

# చెట్లతో స్వచ్ఛమైన గాలి

వన మహోత్సవంలో భాగంగా చెట్లను నాటిన మున్సిపల్ కమిషనర్, చైర్మన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 20):ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటిని సంరక్షించడంతో స్వచ్ఛమైన గాలి లభిస్తుందని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి అన్నారు. 75వ వన మహోత్సవంలో భాగంగా శనివారం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి 16వ వార్డులో చైర్మన్ అబ్దుల్లా సాధి, కౌన్సిలర్ బుడుమల యాదగిరితో కలిసి సుమారు 1000 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వన మహోత్సవాల భాగంగా నాటిన మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. నాటిన మొక్క పెద్దదై రాబోయే తరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మొక్క చెట్టుగా ఎదిగి అది తిరిగి మనకు స్వచ్ఛమైన గాలిని అందించి,మన జీవన మనుగడను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సుదర్శన్, ఏఈ ఇస్రత్ ఆయేషా,మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి : ప్రిన్సిపాల్ టేనావతి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 20) ః చేవెళ్ల ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రిన్సిపాల్ టేనావతి అన్నారు. శనివారం తెలంగాణ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు వేతనాల కోసం ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ టేనావతి మాట్లాడుతూ....మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు రావడం లేదని, 20వ తేది వచ్చిన ఇంతవరకు జీతాలు రాలేవని తెలిపారు. ప్రతినెల ఆలస్యంగానే జీతాలు వస్తున్నాయన్నారు.ప్రభుత్వం స్పందించి ప్రతినెల 010 ట్రెజరీ ద్వారా 1వ తేదిన వేతనాలు చెల్లించాలని తెలిపారు. 11సంవత్సరాలు గడిచిన మోడల్‌స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని, హెల్త్ కార్డు, కారుణ్యనియమాకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నాలుగు నెలలుగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు రావడం లేదని తెలిపారు.




ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, వంశీదర్‌రెడ్డి, లక్ష్మిప్రసాద్‌గౌడ్, రుక్మిణి, శ్రీదేవి, మల్లేశ్వరీ, ఆస్మాఆమీర్, అనంత, యశోద, సుదీర, ఆంజనేయులు, శ్రీనివాస్, శివ,రమేష్ తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు సన్మానం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 20): మండలంలోని పులిమామిడి ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ వెళ్తున్న ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు సన్మారం నిర్వహించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుక్క పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి పాఠశాలలో వారు చేసే చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు గౌడ్, స్కూల్ చైర్మన్ సయ్యద్ ఇలాసత్, నాయకులు రేవేళ్ల శేఖర్, బానూరి గంగాధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ ఏడవ వార్డు మొక్కలు నాటాలి

## చైర్మెన్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 20) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ఏడవ వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శనివారం వార్డు పరిధిలోని తిరుమల గార్డెన్ కాలనీలో కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మన పర్యావరణ మనుగడకు మొక్కలు నాటాలన్నారు. భవిష్యత్తు తరాలకు వృక్షసంపదను అందించాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, రాజు యాదవ్, వెంకటేష్ యాదవ్, వార్డు అధికారి ఇమ్రాన్, కాలనీ అధ్యక్షులు బ్రహ్మారెడ్డి, కాలనీవాసులు పోరెడ్డి మల్లారెడ్డి, కేశవ్ సురేష్, అశోక్‌సింగ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడతలో 3545మంది రైతులకు రుణమాఫీ

## –మండల వ్యవసాయాధికారి తులసి

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 20) ః చేవెళ్ల మండలంలో మొదటి విడత రుణమాఫీలో 3545మంది రైతులకు రూ. 18కోట్ల64లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి తులసి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....లక్ష రూపాయాల రుణమాఫీలో సందేహాలున్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆయా గ్రామాల పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారులకు, మండల వ్యవసాయాధికారిణి సంప్రదించాలన్నారు. రైతులు ఆధార్ నెంబర్‌తో రుణమాఫీ సంబంధించిన సమాచారం తెలుసుకోవచ్చున్నారు. సోసైటి బ్యాంకులకు సంబంధించి ప్రతి సోసైటికి నోడల్ అధికారిని ప్రభుత్వం నియమించిందని తెలిపారు. సోసైటిలో రుణం తీసుకున్న రైతులు నోడల్ అధికారిని సంప్రదించాలని సూచించారు.

# మీర్‌పేట్ గడ్డ బిఆర్ఎస్ అడ్డా

★ అధికార పార్టీల ఎత్తులను చిత్తు చేసిన బిఆర్ఎస్ పార్టీ

★ తెలంగాణ భవన్‌లో ప్రస్తుత శాసనసభ్యులు కేటీఆర్‌ను కలిసిన మీర్‌పేట్ బిఆర్ఎస్ నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 20):మీర్పేట్ గడ్డ బి ఆర్ఎస్ అడ్డా అని అధికార పార్టీల ఎత్తులను చిత్తు చేస్తున్న డిప్యూటీ మేయర్ అయినా కిక్ బాక్సింగ్ గ్రౌండ్లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీ అని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన అధికార పక్షాలు ఎందుకు చెంపపెట్టు లాంటివని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన డిప్యూటీ మేయర్ అవిశ్వాస తీర్మాణంలో విజయం సాధించిన మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో ప్రస్తుత శాసనసభ్యులు కేటీఆర్ ను కలిసి సబితా ఇంద్రారెడ్డి తో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాయకులకు కార్యకర్తలకు కేటీఆర్ సబితా ఇంద్రారెడ్డి అభినందించి ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రివర్యులు ప్రస్తుత శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి కేటీఆర్ ను కలిసిన కార్పొరేటర్లు బొక్క రాజేందర్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల పద్మ అంజయ్య, రేఖ లక్ష్మణ్ ముదిరాజ్,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

## –విద్యావాలంటీర్లకు ఏడాది పాటు వేతనం చెల్లిస్తా

## –మాజీ సర్పంచ్ నడిమోళ్ల లావణ్యశంకర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 20) ః ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని రామన్నగూడ మాజీ సర్పంచ్ నడిమోళ్ల లావణ్యశంకర్ అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడ ప్రభుత్వ పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను శనివారం మాజీ సర్పంచ్ లావణ్యశంకర్ పూలమాలలు వేసి శాలువాలతో సత్కారించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థులను ఉన్నతలుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని తెలిపారు. కనిపించే దైవంగా ఉపాధ్యాయులను కొలుస్తారని, తల్లిదండ్రుల తర్వాత గౌరవించేది ఉపాధ్యాయులేనని తెలిపారు. పాఠశాలలో టీచర్ల కొరత ఉందని మాజీ సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో స్పందించి విద్యావాలంటీర్లను నియమించి ఏడాది పాటు వారికి వేతనాలు చెల్లిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో, పాఠశాలలో ఏమైన సమస్యలున్న తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# మహిళ సాధికారతకు మేడ్చల్ పారిశ్రామిక శిక్షణ కేంద్రం కృషి అభినందనీయం : జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు

- **స్కిల్స్ కాంపిటీషన్లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి విద్యార్థులను ప్రశంసించిన జిల్లా కలెక్టర్**
- **ప్రతి సంవత్సరం మేడ్చల్ పారిశ్రామిక శిక్షణ కేంద్రం నుంచి 1800 మందికి పైగా అప్రెంటిస్ షిప్ పూర్తి : మాజీ ప్రిన్సిపల్ డి.శైలజ**

మేడ్చల్, మేజర్ న్యూస్ (జూలై 20) :మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంను మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలోని కోపా, డ్రాఫ్ట్ మెన్ సివిల్, ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రానిక్స్, ఫిట్టర్, మెకానిక్ డీజిల్, మోటార్ మెకానిక్, టర్నర్ తో పాటు వెల్డర్ ట్రేడ్ లలో శిక్షణతో పాటు పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో చేపట్టిన పలు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ గౌతం పొట్రుకు మేడ్చల్ పారిశ్రామిక శిక్షణా కేంద్రం నుంచి గత వారం క్రితం బదిలీపై వెళ్లిన ప్రిన్సిపల్ డి.శైలజ వివిధ ట్రేడ్లలోని ట్రైనీలకు గల ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లోని ఉపాధి అవకాశాల గురించి వివరించారు. ప్రతి సంవత్సరం మేడ్చల్ పారిశ్రామిక శిక్షణ కేంద్రం నుంచి 1800 మందికి పైగా ట్రైనీలు అప్రెంటిస్ షిప్ పూర్తి చేసుకుంటున్నారని కలెక్టర్ కు డి.శైలజ తెలిపారు. అనంతరం స్కిల్ డెవలప్ మెంట్ వారు నిర్వహించిన స్కిల్స్



కాంపిటీషన్లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి సాధించిన మేడ్చల్ పారిశ్రామిక శిక్షణ కేంద్రం విద్యార్థులను కలెక్టర్ ప్రశంసించారు. పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో నూతనంగా ప్రారంభిస్తున్న సేవింగ్ టెక్నాలజీ (టైలరింగ్), పుడ్ టెక్నాలజీ ట్రేడ్ పట్ల కలెక్టర్ ఆసక్తి వ్యక్తం చేయడంతో వాటి గురించి ప్రిన్సిపల్ డి.శైలజ వివరించారు. మహిళ సాధికారతకు మేడ్చల్ పారిశ్రామిక శిక్షణ కేంద్రం కృషిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక శిక్షణ కేంద్రం ప్రస్తుత ప్రిన్సిపల్ హనుమా నాయక్, డి. శైలజ, మేడ్చల్ తహసీల్దార్ శైలజ, ఎంప్లాయిమెంట్ అధికారి నిర్మల, పారిశ్రామిక శిక్షణ కేంద్రం సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 20): వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి కలిశారు. శనివారం కొడంగల్‌లో పర్యటించిన కలెక్టర్‌ను వారు స్థానిక ఐబీలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన గురునాథ్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఏయూాలో జాంగోతో పైథాన్ హార్నెసింగ్ ది పొటెన్షియల్ ఆఫ్ పైథాన్ విత్ జంగో ఈవెంట్



ఘట్‌కేససర్, మేజర్‌న్యూస్(జులై, 20): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో యూనివర్సిటీ ఏఐ డిపార్ట్‌మెంట్ సీఎస్ఐ చాప్టర్-టాస్క్ సహకారంతో రెండు రోజుల పాటు 100 మంది విద్యార్థుల భాగస్వామ్యంతో జాంగోతో పైథాన్ హార్నెసింగ్ ది పొటెన్షియల్ ఆఫ్ పైథాన్ విత్ జంగో పేరుతో ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ .మల్లికార్జునరెడ్డి, టి.నీతా, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా వనమహోత్సవ టార్గెట్ పూర్తిచేయాలి

**పంచాయతి కార్యదర్శులు, బిల్ కలెక్టర్లతో ఎంపిడివో సమీక్ష**



కీసర,మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వనమహోత్సవం టార్గెట్ పంచాయతి కార్యదర్శులందరు అనుకున్న సమయానికి టార్గెట్ పూర్తిచేయాలని ఎంపిడివో గ్యామ నాయక్ ఆదేశించారు. శనివారం కీసర ఎంపీడీఓ కార్యాలయంలో వనమహోత్సవంపై సమీక్షా సమావేశం జరిగింది. పంచా యతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లతో జరిగిన ఈ సమీక్షలో తెలంగాణ వనమ హోత్స వంలో భాగంగా మొక్కలకు గుంతలు తీయడం లక్ష్యం మేరకు ఎంచుకు న్న మొక్కలు నాటాలన్నారు. వనమహోత్సవం టార్గెట్ ప్రభుత్వం నెల వ్యవదిగా నిర్ణయించిందని ఆలోపు పూర్తి చేయాలని ఎంపిడివో గ్యామ సూచించారు.

## 3కోట్ల 70లక్షలతో వార్డులో అభివృద్ధి పనులు

**నిధుల కేటాయింపుపై కౌన్సిలర్లతో నాగారం చైర్మన్ చంద్రా రెడ్డి సమీక్ష**



కీసర,మేజర్ న్యూస్:నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయిస్తునట్లు చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి తెలియజేశారు. శనివారం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి అధ్యక్షతన కౌన్సిలర్లతో సాదరణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా మునిసిపల్ పరిధిలోని 20 వార్డులలో అభివృద్ధి పనులకు గాను 3 కోట్ల 70 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. నిధుల్లో ప్రధానంగా సిసి రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టనునట్లు వాటితో పాటు ఇతర పనులకు సైతం తీర్మానం చేయడం జరిగింది. చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలలో నాగారం మున్సిపాలిటీ అభివృద్ధికి శక్తి వంచన కృషి చేస్తానని అన్నారు. వర్షాకాలం కావడంతో ఆయా వార్డుల ప్రజలకు కౌన్సిలర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. సమావేశంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏయూాలో రెండు రోజుల జంగ్‌తో పైథాన్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 20): ఏయూాలో టాస్క్ సహకారంతో రెండు రోజుల పాటు 100 మంది విద్యార్థుల భాగస్వాయంతో జాంగోతో పైథాన్ హార్నెసింగ్ ది పొటెన్షియల్ ఆఫ్ పైథాన్ విత్ జంగో పేరుతో ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. ఏఐ వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు.

## ఎడతెరిపి లేని వర్షాలకు కూలిన ఇల్లు



వర్షానికి కూలిన ఇంటి పైకప్పు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 20): ఎడతెరిపి లేకుండా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో దుద్యాల మండల కేంద్రానికి చెందిన ఆకారం రమేశ్ ఇంటి పైకప్పు కూలిపోయింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ఇంటి పైకప్పు కూలిపోయిందని బాధితుడు తెలిపాడు. రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి వేరే ఇంట్లో ఉండటంతో పెను ప్రమాదం తప్పిందని రమేశ్ వాపోయాడు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం



విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం హరిలాల్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 20): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం హరిలాల్ ప్రైవేట్ పాఠశాలలకు వ్యత్యా సాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల గురించి వివరిం చారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా మెలగాలని తెలిపా రు. సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏయూాలో రెసిడెన్షియల్ వర్క్‌షాప్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 20):
మండలంలోని అనురాగ్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల కొరకు 3 రోజుల రె సిడెన్షియల్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఎంబిఏ మొదటి సంవత్సరం నుండి 140 మంది విద్యార్థులు, 12 మంది ప్రొఫెసర్స్ పాల్గొనగా, విద్యార్థుల కమ్యూనికేషన్ స్కిల్స్ వారి ఉపాధికి ఎంతో ఉపయోగకరమైనవని, ఎంతో మంది విద్యార్థులు స్టేజీపై మాట్లాడటానికి బెదురు, భయం వల్ల వెనుకంజ వేస్తున్నట్లు తెలిపారు. ఈ సమస్య నుండి వారిని బయటకు రప్పించి వారిలో తగిన ధైర్యం, అవకాశాలు కల్పించేందుకు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ బాలాజీ ఉట్ల, ప్రొఫెసర్‌లుమూర్తి, ఎ.ఎం.రావు, శాస్త్రీ, మన్సూర్, సంపత్, వేణుగోపాల్, విష్ణువందన, సుప్రియ, శివప్రియ, మాధవి, నరేందర్, కృష్ణతేజ, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల అందజేత

**లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన మద్దుల శ్రీనివాస్ రెడ్డి**

మేడ్చల్, మేజర్ న్యూస్(జూలై 20):
గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన 11వ వార్డుకు చెందిన ఈ.సౌజన్యకు రూ.45వేల చెక్కు, 13వ వార్డుకు చెందిన డి.తేజశ్రీకి రూ.21వేల చెక్కు, 14వ వార్డుకు చెందిన ఎస్.రాజుకి రూ.60వేల చెక్కులను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, బేరి బాలరాజ్, అమరం హేమంత్ రెడ్డిలతో పాటు నాయకులు పాల్గొన్నారు.

# హున సత్తియాడి అమ్మవారి ఆలయానికి విరివిగా విరాళాలు

▶▶ గుడితాండ తాజా మాజీ సర్పంచ్ స్వప్నసురేష్‌నాయక్ చొరవతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్న తాండకు చెందిన ఉద్యోగులు, నాయకులు, తాండవాసులు, దాతలు ▶▶ విరాళ దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఆలయ పూజారి రామునాయక్



దాతలు, తాండవాసుల విరాళాలతో నిర్మితమవుతున్న హునసత్తియాడి ఆలయం



ఆలయ నిర్మాణ విరాళాలకు కృషిచేసిన రవినాయక్‌ను సత్కరిస్తున్న నాయకుల

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 20): మాడ్గుల మండలం గుడితాండ గ్రామపంచాయతిలో అన్ని హంగులతో నిర్మితమవుతున్న హునసత్తియాడి ఆలయ నిర్మాణ పూర్తికి తాండ తాజా మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, నాయకుల ప్రత్యేక చొరవతో విరివిగా విరాళాలు అందుతున్నాయి. అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఇప్పటికే తాండవాసులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వేల రూపాయల విరాళాలు అందజేయగా దే తాండకు చెందిన విద్యుత్‌శాఖ ఏడిఇ అయిన రవినాయక్ తనవంతుగా 10వేల పదహారు రూపాయల విరాళం అందజేయడమే కాకుండ అమ్మవారి ఆలయ పూర్తికి తన సహచర అధికారులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలను ఆశ్రయించి 55వేల రూపాయల విరాళాన్ని శనివారం ఆలయ పూజారి రామునాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌కు చెందిన నితిన్ సాయి కన్‌స్ట్రక్షన్స్ అధినేత కె. నితిన్ కృష్ణ 25వేల రూపాయలు, శ్రీ ఇందు కన్‌స్ట్రక్షన్స్ అధినేత శ్రీకాంత్ 15వేల రూపాయలు, హైద్రాబాద్ మెట్రో ఈస్ట్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. లక్ష్మణ్‌రాజు 10వేలు, భారత్ ఎలక్ట్రికల్స్ అధినేత జె.అహోలియా 10వేల రూపాయలు, విరుపాక్ష ఎలక్ట్రికల్స్ అధినేత బి. శేషయ్య 5వేల నూట పదహారు రూపాయలు, డివిజనల్ ఇంజనీర్ కె. శ్రీనివాసరావు 5వేలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. యాదగిరి 5వేలు, లోయల్ డిజైన్స్ అధినేత కె. నాగసురేష్ 5వేలు, డి. రమేష్ 5వేల రూపాయలతో పాటు వై. రాజేష్ 5వేల రూపాయలతో కలిప మొత్తంగా 90 వేల రూపాయల విరాళాన్ని శనివారం విద్యుత్‌శాఖ ఏడిఇ అయిన రవినాయక్, తాజా మాజీ సర్పంచ్, నాయకుల చొరవతో ఆలయ పూజారికి అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ పూర్తికి విరాళాలు అందజేయడంలో సంపూర్ణ సహకారం అందించిన విద్యుత్‌శాఖ ఏడిఇ అయిన రవినాయక్‌ను మాజీ సర్పంచ్ స్వప్నసురేష్‌నాయక్, తాండనాయకులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రామునాయక్, నాయకులు నారాయణ నాయక్, బలియా నాయక్, శ్రీను నాయక్, బిచ్చు నాయక్, కిషన్ నాయక్, సంతు నాయక్, జైపాల్ నాయక్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రజలందరి బాధ్యత

## ★మేడిగడ్డతాండలో వనమహోత్సవ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 20): వాతావరణంలో ఓజోన్ పొర దెబ్బతింటే అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని, పర్యావరణాన్ని పరిరక్షంచేందుకు ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డతాండ గ్రామపంచాయతి పరిధిలోని రోడ్‌సైడ్ వెంచర్‌లో శనివారం ఎంపిడిఓ కుసుమమాధూరి ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించడాన్ని ప్రజలంతా సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మొక్కల పెంపకం ద్వారా వాతావరణంలో కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు, వర్షాలు అధికంగా కురిసేందుకు ఆస్కారముందని పేర్కొన్నారు.అడవులు ఎక్కువగా ఉన్నచోటనే వర్షాలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందించాలని కోరారు. మొక్కలు నాటే బాధ్యత ఒక్క ప్రభుత్వానిది మాత్రమే కాదని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే కోరారు. ప్రత్యేకించి రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఈ యేడాది 66 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ఆయన వివరించారు. మొక్కలు నాటడంతో పాటు నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకుంటున్నామని, మొక్కలు నాటే కార్యక్రమం మన భవిష్యత్తుకు సంబంధించిందని, ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అన్ని స్థలాలలో,రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుసుమమాధూరి,ఆమనగల్లు సి.ఐ ప్రమోద్‌కుమార్, ఎస్.ఐ వెంకటేష్‌యాదవ్, అటవిశాఖ డిప్యూటి రేంజర్ దేవేందర్‌నాయక్, ఏపిఓ మాధవరెడ్డి, మాజీ ఎంపిపి అనితవిజయ్, విఠాయిపల్లి మాజీ సర్పంచ్ పర్వతాలుప్రజాపతి, కెఎన్‌ఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్‌బాబా, కాంగ్రెస్ నాయకులు వస్పుల మానయ్య, ఖాదర్ ఖాద్రి, పులికంటి మైసయ్య, జగన్, వస్పుల శ్రీశైలం, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాలె మల్లయ్య, ఎంగలి ప్రసాద్, విజయ్‌రాథోడ్, కొప్పు రాఘవేందర్, సురేష్‌నాయక్, గండికోట మల్లేష్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ఉపాధిహామి కూలీలు, తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలు కనబడడం లేదు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 20): కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన కుమ్మరి నర్సింహ మాతృమూర్తి బాలమ్మ కనబడడం లేదని కందుకూరు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 18 న ఉదయం పొలం వద్దకు వెళ్లి రాత్రి 8 గంటలకు ఇంటికి వచ్చి చూడగా ఇంటిలో మా అమ్మ కనిపించలేదని, తన చెల్లెలు ఇంటికి వెళ్లిందని పోన్ చేసి సమాచారం తెలుసుకోగా ఇంటికి రాలేదని తెలిపారు.బంధువుల ఇళ్లలో వెతక గా అచూకి దొరకలేదని తెలిపారు. ఇంటి నుండి వెల్లే టప్పుడు గ్రీన్ కలర్ చీర, బ్లాక్ కలర్ రవిక ధరించి ఉందని, గుండ్రనిమొహం,ఎత్తు 5 అడుగులు కలిగి ఉంటుందని తెలిపారు. ఆచూకి లభిస్తే కందుకూరు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని సీఐ కె.సీతారాం సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

## ★ కాంగ్రెస్ నాయకులతో కలిసి మైసిగండి ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి

## ★విద్యార్థుల ప్రగతిని పరిశీలించి పాఠశాలలో సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 20): ప్రభుత్వ పాఠశాలల్లో మౌళికవసతులు కల్పించి బలోపేతానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం మైసిగండి ఆశ్రమ పాఠశాలను శనివారం స్థానిక అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బాలరాజ్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులతో కలిసి తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల తో ముఖా ముఖి మాట్లాడారు. అనంతరం పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకుని ఇంచార్జ ప్రిన్సిపల్, హాస్టల్ వార్డెన్, టీచర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏవైని సమస్యలుంటే తనదృష్టికి తెస్తే వెంటనే పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. హాస్టల్‌లో లైట్లు, ఫ్యాన్లు ఇతర మరమ్మత్తు పనులు సత్వరమే చేపట్టాలని, అందుకు కావాల్సిన నిధులు నేను ఇస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.అదే విధంగా హాస్టల్‌లో 450 మంది పిల్లలుంటే పడుకోవడానికి తగు రూమ్స్ లేవని, రూమ్స్ మంజూరికి అవసరమైన నిధులు మంజూరుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. అదే విధంగా పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూడ కృషచేస్తానని ఆయన హామి ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు సిద్ధం చేసిన వంటకాలు, వంట గదిని ఆయన పరిశీలించి విద్యార్థులకు నాణ్యతతో కూడుకున్న ఆహారాన్ని అందించాలని వార్డెన్‌కు సూచించారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, స్థానిక అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియోగ్రాఫర్ల ట్రేడ్ ఎక్స్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 20): హైద్రాబాద్ ఎల్‌బి నగర్‌లో ఈనెల 26 నుండి 28వరకు నిర్వహించనున్న ఫోటో ఎగ్జిబీషన్‌కు సంబంధించి రూపొందించిన ప్రచార వాల్‌పోస్టర్‌ను శనవారం ఆమనగల్లు పట్టణంలో మండల ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్పకొండ ఆవరణలో నిర్వహించిన సంఘం సమావేశంలో సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన జిల్లాలోని ప్రతి మండలం, గ్రామాలలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఒకే జిల్లా, ఒకే ధర నిర్ణయంతో కూడిన ధరల పట్టికను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఫోటొగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 26, 27, 28 తేదిలలో హైద్రాబాద్ ఎల్‌బి నగర్‌లో నిర్వహించనున్న ఎగ్జిబిషన్లో ఫోటో, వీడియో గ్రాఫర్లందరు పాల్గొని మారుతున్న టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు కాడిగె సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.డి జావేద్, కోశాధికారి ఎం. వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు డి. శ్రీశైలంయాదవ్, కాలే శివ, బిక్కు, ఎం.డి రఫీ, జబ్బార్, రాజు, కె.గణేష్, రాజ్‌కుమార్, ఎన్. నర్సింహ్మ, ప్రవీణ్ రెడ్డి , మహేష్ , శ్రీరామ్, ఫయిద్ తదితరులు పాల్గొన్నారు.